

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 11 నవంబరు 2025 పేజీలు 8



# వైద్యం.. వ్యాపారం..!



- నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రుల ఏర్పాటు
- అర్హతలు లేని వారితో రోగులకు చికిత్స
- ఇష్టానుసారంగా బిల్లులు వసూలు
- 50శాతం ఆర్ఎంపీలు, ఇతర విభాగాలకు కమీషన్ల కోసమే
- గుల్లవుతున్న సామాన్యుల జేబులు

అన్ని రంగాలతో పాటు వైద్యం కూడా వ్యాపారంగా మారింది. ఈ క్రమంలో ప్రజలకు ఎంతో ముఖ్యమైన వైద్యరంగంలోని కొంద రు నిర్వాహకులు, వైద్యులు కాసుల కక్కుర్తితో పక్కదారులు తొక్కుతున్నారు. సంపాధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఎలాంటి అర్హతలు లేకపోయినా ఆస్పత్రులు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఫైనాన్స్ నిర్వాహకులు కూడా మల్టీస్పెషాలిటీ, 24 గంటల వైద్య సేవల పేరుతో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వనపర్తి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో తెల్లారేసరికల్లా రకరకాల బోర్డులతో ఆస్పత్రులు వెలుస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. వనపర్తి పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ నాటి నుంచి ఇక్కడ ఏర్పాటయ్యే ఆస్పత్రుల సంఖ్య కూడా క్రమేపీ పెరుగుతోంది.

**– సూర్య, వనపర్తి ప్రతినిధి**



**రోగులకు భద్రత కరువు...** జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో చాలా వాటిలో రోగుల భద్రతకు ఎలాంటి గ్యారెంటీ లేదు.ఆస్పత్రుల్లో అగ్నిమాపకశాఖ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలి. అయితే ఫైర్ ఫైటింగ్ కిట్లు ఏర్పాటు చేయడంతోనే సరిపెడుతున్నారు.ప్రమాదం జరిగితే అందులో ఏ ఒక్క పరికరమూ పని చేస్తుందో...లేదో తెలి యని పరిస్థితులు ఉన్నాయి.సంబంధిత అధికారులు కూడా చూసీచూడనట్లు వదిలేస్తుండడంతో నిబంధనలను తుంగలో తొక్కుతున్న వ్యాపారులు మల్టీ స్పెషాలిటీ పేర్లతో ఆస్పత్రులు ఏర్పా టు చేస్తున్నారు. ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించిన పక్షంలో రోగులను కాపాడేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలి. ఆస్పత్రికి రెండు వైపులా మెట్లు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఒక ద్వారం మూసు కుపోతే మరో ద్వా రం గుండా రోగులను బయటకు తీసుకువచ్చే వెసులుబాటు ఉంటుంది. అలాగే భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు ఖాళీస్థలం ఉండాలి.మంటలు చెలరేగినప్పుడు అగ్నిమా పక సిబ్బంది చుట్టూ తిరుగుతూ మంటలనార్పేందుకు అవకాశం ఉంటుంది.కానీ పట్టణంలో స్థలం లేకగల్లీల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. కనీసం ఆటో కూడా వెళ్లలేని స్థితిలో అనేక ఆస్పత్రులు ఉన్నాయి. వాటిలో ఊహించని ప్రమాదమే దైనా జరిగితే నష్టం మామూలుగా ఉండదు. గదుల్లో నుంచి రోగులను బయటకు తెచ్చేందుకు అవకాశం లేని భవనాలు అనేకం ఉన్నాయి.

**వైద్య సేవలు అంతంతగానే...** జిల్లాలో నిత్యం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయి. జిల్లాలో 35ప్రైవేట్ ఆసుపత్రులు, 47 క్లినిక్‌లు, 16 డెంటల్ క్లినిక్స్, 88ల్యాబ్స్, 20 స్కానింగ్

మిగతా 2లో

## పేద ప్రజల సొంతింటి కల
# ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది

- నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది
- మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** గట్టు మండలం పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆరగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లులో మొదటి దశలో మాదిగుండు లక్ష్మి, కుమ్మరి సుజాత,మాల పార్వతమ్మ మంజూరు కావడం



జరిగినది. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని

# విద్యార్థులు అనుకుంటే సాధించనిదేది లేదు : జెడి లక్ష్మీనారాయణ



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** విద్యార్థులు మొక్కవోని శ్రద్ధతో ఏకాగ్రతతో చిత్తశుద్ధితో విద్యను అభ్యసిస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని జెడి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో శ్రీకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ క్లాసులులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సినిమాలు, సెల్ ఫోన్లు, సోషల్ మీడియా లాంటి అనవసరమైన విషయాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అలాగే చెడు ప్రవర్తన కలిగిన స్నేహితులను కూడా దూరం ఉంచినప్పుడే విద్యాభ్యాసంలో సత్ఫలితాలు పొందగలుగుతారని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. చదువుపై ఇష్టాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం వైపు వెళ్లేందుకు ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ఆ పద్ధతిలో చదువుని ఇష్టంగా చదువుకుంటే తప్పకుండా విద్యాభ్యాసం సులువుగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి దాదాపు 2000 మంది విద్యార్థులు హాజరయ్యారు. చదువుపై ఎలా దృష్టి సారించాలో ఏ విధంగా చదివితే సక్సెస్ కాగలము అనే విషయాలపై లక్ష్మీనారాయణ విద్యార్థులకు వివరణ ఇచ్చారు .ఈ కార్యక్రమానికి డాక్టర్ మెట్టుకాడి శ్యాంసుందర్ అధ్యక్షత వహించగా అతిథులుగా జేపీఎన్ సి చైర్మన్ రవికుమార్ ,తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ ,రీషి విద్యాసంస్థల అధినేత రిషి వెంకటయ్య, జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ప్రభాకర్ ,రంగనేని మన్మోహన్ కృష్ణ శర్మ, సంతోష్ కుమార్ ,ట్రస్మా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 నవంబరు 2025

## మద్దూరు మండలంలో చిరుతపులు సంచారం





**మద్దూరు సూర్యన్యూస్:** మద్దూరు మండలం పేదిరిపాడ్ తండ పక్కనే ఉన్న గుట్టలో చిరుత పులులు సంచారం, గత మూడు రోజుల నుంచి చిరుత పులులు సంచరిస్తున్నాయని తండావాసులు చెబుతున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కు బిక్కుమంటున్నమన్నారు తాండవాసులు, బాటసారులు చెరవానితో తీసిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది, ప్రస్తుతం ఫారెస్ట్ అధికారులు తండాకు చేరుకున్నారు, బాటసారులు తాండావాసులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈఓ మాధవి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) ఊట్కూర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాధవి మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం పంపిణీ చేసిన వంటపాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, విద్యార్థులకు శుద్ధమైన అన్నం, కూర అందేలా చూడాలని సూచించారు. మండలంలోని 32 పాఠశాలలకు ప్రతి పాఠశాలకు ఒక అన్నం భోగండం, ఒక కర్రీ భోగండం, రెండు బేసిన్లు, రెండు బకెట్లు, రెండు కర్రీ స్పూన్స్, రెండు అన్నం స్పూన్స్, కబ్ గిరి, రెండు కరీ డబ్బాలను అందజేయడం జరిగిందని మాధవి తెలిపారు. ఎమ్మార్సీ సిబ్బంది సరస్వతి, అస్మత్, భీమన్న, ఉపాధ్యాయులు గురునాథ్, గోపాల్, గోవర్ధన్, అబ్దుల్ సలీం, రమేష్ పాల్గొన్నారు.

## 3 దశబ్దాల కాలం నాటి సమస్య పరిష్కారం చేసిన సిఎంకు అభినందనలు



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూర్ మున్సిపాలిటీలో భూనిడ్ రోడ్ నుండి ఎస్సి కాలనీలో నివాసం ఉండే ఇండ్ల మీదుగా11 కేవి కరెంట్ లైన్ తీయాలని ఎన్నో ఏళ్లుగా దాదాపు 30 ఏండ్లు ఎన్నో సార్లు గత ప్రభుత్వ ఎమ్మెల్యేలకు ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చిన ఏమాత్రం పట్టించుకోలేదు తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా కాలనీ వాసుల చిరకాల కోరిక 11 కెవి కరెంట్ లైన్ వేరే విధంగా వేసిన ఎస్సి కాలనీ ఇండ్ల పైన నుండి తీసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డికి మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీఏసియస్ చైర్మన్ గుళ్ళ నర్సింహోలుకు కాలని వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని డిండి చింతపల్లి గ్రామంలోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. అనంతరం గ్రామానికి చెందిన రంగాపూర్ సింగిల్ విండో సీఈవో విష్ణుమూర్తి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి మృతి

- ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు ధర్నా
- విద్యార్థి సంఘాలు, కేవీపిఎస్ సంఘాల సంఘీభావం
- ప్రిన్సిపాల్ సస్పెండ్, 3 సిబ్బంది తొలగింపు



**సూర్య, వనపర్తిప్రతినిధి:** మైనారిటీ గురుకుల విద్యార్థి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబ్‌నాగర్ జిల్లా, పాత పాలమూరు ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త ఆది విష్ణువర్ధన్ కుమారుడు నవీన్ కుమార్(16) ఏనుగుంట రిజర్వాయర్ కాలువ నీటిలో పడి మృతిచెందాడు. ఆది నవీన్ కుమార్ వనపర్తి జిల్లా కొత్తకోట మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల (దేవరకద్ర-1)లో ఇంటర్మీడియట్ (సి.ఈ.సి) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సుమారు ఏడు గంటల సమయంలో కాలేజీలో నవీన్ కనబడటంలేదని సిబ్బంది తల్లిదండ్రులకు ఫోన్ చేశారని, అందుకు తండ్రి ఆదివిష్ణువర్ధన్ ఇంటికి రాలేదని సమాధానంఇచ్చాడు. తల్లిదండ్రులు సోమవారం ఉదయం కళాశాలకు చేరుకోగా, కళాశాల సిబ్బంది, పోలీసులు ఏనుగుంట రిజర్వాయర్ కాలువ నీటిలో తమ కుమారుడి మృతదేహంను గురించేందుకు తీసుకెళ్లారని తండ్రి విష్ణు చెప్పారు. తమ కుమారుడు మృత దేహాన్ని గుర్తుపట్టిన తల్లిదండ్రులు బాధతో తల్లడిల్లారు. పోలీసులు మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

***ఆసుపత్రి ఎదుట ధర్నా...*** కుమారుడు కోల్పోయినా తమకు న్యాయం చేయాలనీ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ధర్నా చేపట్టి ఆందోళనకు దిగారు. మృతికి బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ.బి.వి.పి, టీఆర్ఎస్వి, విద్యార్థి, ప్రజా సంఘాలు సంగీభావం తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాటిష్ట చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు.

***రూ.లక్షా,ఒకరికి ఉద్యోగం : ఆర్డీవో సుబ్రహ్మణ్యం..*** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చేరుకున్న ఆర్డీవో సుబ్రహ్మణ్యం..కుటుంబసభ్యులు,ఆందోళన కారులతో సంప్రదింపులు జరిపి. కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబానికి రూ.లక్ష,ఒక ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఒక ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడంలో ఆందోళనను విరమించారు.

***ప్రిన్సిపాల్ సస్పెండ్, 3 సిబ్బంది తొలగింపు – భాద్దీన్,అర్.ఎల్.సి,ఉమ్మడి మహబూబ్‌నాగర్ జిల్లా***

మైనారిటీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి షఫీఉల్లా బాలుడు మృతి పరోక్షంగా కారకులైన కళాశాల ప్రిన్సిపల్,ఒక స్టాఫ్ నర్స్,సెక్యూరిటీ గార్డులను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసారని ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా రీజనల్ కో- ఆర్డినేటర్ బావుద్దీన్ తెలిపారు. విద్యార్థి కుటుంబానికి ఒకలక్షరూపాయలు, కుటుంబసభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని సెక్రటరీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు ఎం.డి.జబ్బార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, ఏబీవిపి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల, ఏబీవిపి విభాగ్ కన్వీనర్ అభిలాష్ మహబూబ్‌నాగర్ సీపీఎం, కే.వి.పి.ఎస్ నాయకులు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు,పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించుకోవడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి, మంత్రికి, మాఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## వైద్యం.. వ్యాపారం..!

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్లు ఉన్నాయి. కార్పొరేట్,మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులుగా చలామణి అవుతున్న వాటిలో చాలా వరకు కేవలం ఓపీ (ఔట్ పేషెంట్) విభాగానికే పరిమితం కావడం రోగులకు శాపంగా మారుతోంది. అత్యవసర సమయాల్లో వచ్చే రోగులను ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయడంతోనే వైద్యులు సరి పెడుతున్నారు. అయితే ఫీజుల వసూళ్లలో మాత్రం కార్పొరేట్‌ను తలదన్నే స్థాయిలో ఉండడం విచారకరం. రోగులు వచ్చిందే మొదలు వివిధ రకాల పరీక్షల పేరుతో ఓపీ స్థాయిలోనే వేలకు వేలు గుంజుతున్నారు. తీరా రిపోర్టుల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే, తక్షణమే ఆ రోగిని ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం, మల్టీ లెవల్ ఆస్పత్రి, 24 గంటలు వైద్య సేవలు అని బోర్డులపై కనిపించినంతగా వైద్య నిపుణులు అందుబాటులో ఉండకపో వడమే ఈ పరిస్థితికి కారణం. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఆస్పత్రుల్లో అనేక వాటిలో నిపుణులైన వైద్యులు దాదాపుగా లేరనే చెప్పాలి. కొన్ని ఆస్పత్రుల్లో మాత్రం వైద్యులు అందుబాటులో ఉండి సమయానికి సేవలు అందుతుండటంతో కొంత ఉపశమనం కలుగుతోంది. చాలా ఆస్పత్రుల్లో అర్హతగల వైద్యులు లేకపోయినా స్పెషలైజేషన్ చికిత్సలు అందిస్తున్నారు. ఒకే వైద్యుడి పేరు రెండు, మూడు ఆస్పత్రుల బోర్డులపై కనిపిస్తున్నా అడిగేవారు లేకపోవడం దురదృష్టకరం. కొందరు వైద్యులు పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లాలో ఉన్న మరికొన్ని ఆస్పత్రు లలో కూడా కొందరు నకిలీ సర్టిఫికెట్లతో వైద్యులుగా చలామణి అవుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది.

– ***అడ్డగోలుగా ఫీజులు...*** ఓవైపు రోగులకు సరిపడా సౌకర్యాలు కల్పించకపోయినా ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు దండుకుంటున్నారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. గ్రామాల్లో వైద్యసేవలు అందించే కొందరు ఆర్ఎంపీలు, ఇతరులు సదరు ఆస్పత్రుల నిర్వాహకులు అందించే కమీషన్లకు తలొగ్గి తమకు తెలిసిన రోగులను అందులో చేర్పిస్తున్నారు. డెలివరీలు, వివిధ రకాల ఆపరేషన్లు ఉన్న రోగులను చేర్పిస్తే ఒక్కొక్కరికి రూ. 30 వేల వరకు కమీషన్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలా పరిచయస్తులతో నడిచే ఆస్పత్రులు పదుల సంఖ్యలో ఉండగా, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ రోగుల నడ్డీ విరుస్తున్నారు. నార్మల్ డెలివరీ అయిన మహిళలకు కూడా కొన్ని ఆస్పత్రుల్లో రూ. 20వేలకు పైబడి వసూలు చేస్తున్నారు. ఇవిగాక టెస్టులు, పరీక్షలు, స్కానింగుల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. ఒక్క రోజుకు బెడ్ కిరాయి 2,500 రూపాయల వరకు వసూలు చేస్తుండడం గమనార్హం.

***ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉద్యోగం.. సొంత ఆసుపత్రులపై దృష్టి ..*** కొందరు ఎంబిబిఎస్ డాక్టర్స్ వనపర్తి జిల్లాలోని ఆయా ప్రభుత్వ అసువత్రుల్లో పని చేస్తున్నప్పటికీ.. తమ సొంత ఆసుపత్రులపై దృష్టి ఎక్కువ పెడుతున్నారు. సొంతంగా ప్రైవేట్ ఆసుపత్రులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేసే వైద్యులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి. కానీ మధ్యాహ్నం సమయానికే తమ సొంత ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యక్షమై అక్కడ సేవలు అందిస్తున్నారు. కొందరైతే వైద్యులు రెండు -మూడు ఆసుపత్రుల్లో బోర్డుల్లో కనిపిస్తున్న అడిగేవారు లేరు.

# వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

**- తహసిల్దార్ కె ఎల్లన్న**



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దనీ తహసిల్దార్ కె ఎల్లన్న తెలిపారు సోమవారం చిన్న చింతకుంట మండల పరిధిలోని నెల్లికొండి చిన్న చింతకుంట మద్దూరు అల్లిపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ కె ఎల్లన్న దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్పతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని ఆయన తెలిపారు ప్రభుత్వం క్వింటాలకు రూ 2389 మద్దతు ధరతో పాటు సన్నరకం వరిధాన్యాన్నికి. రూ500 బోనస్ అందజేయను న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ ఏపిఎం నాగమణి మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్ మండల నాయకులు ప్రదీప్ రెడ్డి, దామోదర్, బాలవర్ధన్ సీసీలు కురుమన్న రాజు కథల్ అహ్మద్ నరసింహ వివోఏలు ఓబీలు సభ్యులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణాన్ని అడ్డుకోవాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** హిందువుల భూములను అక్రమంగా ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా మసీదు నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గిరమోని అంజిలయ్య రిమాండ్ చేశారు.సోమవారం గండీడ్ తహసిల్దార్ కార్యాలయంలో మసీదు నిర్మాణాన్ని అడ్డుకోవాలని ఆర్ఐ యాసిన్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాజుల పుల్లమ్మ,గాజుల హన్మయ్య, గాజుల గోపాల్, గాజుల గౌరమ్మ కుటుంబ సభ్యులకు చెందిన అసైన్డ్ భూమిని వంశపార్యపరంగా సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వారి భూమిలో అక్రమంగా మసీదు నిర్మాణం చేపట్టడానికి ఏర్పాట్లు చేయడంతో ఆదివారం బిజెపి,విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని నిర్మాణాన్ని అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలికి తీసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటెమ్ వెంకటయ్య, ఉపాధ్యక్షులు మల్కయ్య, బద్రిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికను,ఓపి,ల్యాబ్,ఫార్మసీ గదులను,గర్భిణీల వివరాలను,ఫీవర్ సర్వే రికార్డులు,అందుబాటులో ఉన్న మందులు,డెంగ్యూ వంటి వ్యాధుల కోసం ఉపయోగించే కిట్లు,పరిసరాల పరిశుభ్రత తనిఖీ చేశారు. అలాగే, రోగులను పరామర్శించి, వారికి అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరిస్తారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్ రాఘవేందర్,భవాని సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం పేదలకు వరం వంటిది

**- ఈనెల 15 వరకు కంటి పరీక్షలు**

**- 13 నుంచి 17 వరకు రెండు మొబైల్ ఐ సర్జికల్ యూనిట్లలో కంటిపొర ఆపరేషన్లు**

**- అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి జలంధర్ రెడ్డి**



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలందరి ఆరోగ్య దృష్టిని కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటిపొర శస్త్ర చికిత్స శిబిరం అందరికీ వరం వంటిదని అరుదైన ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకొని మీకంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి అండపల్లి జలంధర్ రెడ్డి అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్, శంకర నేత్రాలయం చెన్నై సంయుక్తంగా లింగాల హైస్కూల్ ప్రాంగణంలో చేపట్టిన ఉచిత కంటిపొర శస్త్ర చికిత్స శిభిరం రెండవ రోజు తన అన్నయ్య రామకృష్ణారెడ్డి తో కలిసి అయన సందర్శించారు. శిబిరంలో కంటి వైద్య నిపుణులు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ తాను కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళకు వెలుగు జీవితానికి వెలుగని అన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్నవాళ్లు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఖరీదైన కంటి వైద్య సేవలను పొందలేక తమ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని వాపోయారు. పేదల చెంతకు ఖరీదైన కంటి శస్త్ర చికిత్స అందించడం లక్ష్యంగా జిల్లా అంతత్వ నివారణ సంస్థ సహకారంతో నిరుపేదల చెంతకే ఖరీదైన కంటి శస్త్ర చికిత్సను అందించాలనే సంకల్పంతో అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులచే కంటి పొర శస్త్ర చికిత్స శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్రాబాద్ మండలం మాచరం గ్రామానికి చెందిన తాను హైదరాబాదులో



ఉంటున్నప్పటికీ అందత్వ రహిత సమాజానిర్మానానికై కుటుంబ సభ్యులతో కలిసి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. కంటి శుక్లం (పొర) అందత్వానికి సాధారణ కారణమని అన్నారు. శుక్లాలు అనేది ప్రతి ఒక్కరికి ఏదో ఒక దశలో ఈ సమస్య వస్తుందని గుర్తుచేశారు. అటువంటి శుక్లాలకు చికిత్స ప్రైవేట్ ఆస్పత్రిలో ఎక్కువ ఖర్చుతో కూడుకున్న సమస్య కనుక చాలామంది పేద మధ్యతరగతి వాళ్లు ఇటువంటి అవకాశం కోసం ఎదురు చూస్తుంటారని అందుకే గిరిజనులు అధికంగా నివసించే లింగాల మండల కేంద్రంలో మూడో విడతగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కంటి శుక్లాలు నిర్ధారించిన వారికి శిబిరంలోనే శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ రెండు బస్సుల్లో అనుభవిజ్ఞులైన కంటి వైద్య నిపుణులు ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తారని తెలిపారు. ఈనెల 15 వరకు కంటి పరీక్షలు చేస్తారని, ఈనెల 13 నుంచి 17 వరకు కంటి శుక్లాలు నిర్ధారించిన వారికి శిబిరం వద్దనే అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ఆపరేషన్ చేస్తారని తెలిపారు. సుమారు 25 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ కంటి పొర శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నేత్రాలయం కోఆర్డినేటర్ రాజు, మాకం ప్రదీప్, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఇచ్చిన హామీలు కేవలం ఓట్ల కోసం మాత్రమే డివైఎఫ్ఐ తీవ్ర విమర్శ

**- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తాం**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** దేశంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలుయువతకు ఇచ్చిన హామీలు కేవలం ఓట్లు దక్కించుకునే ఎత్తుగడలేనని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐమహబూబ్ నగర్ జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ కేంద్రంలోని ధర్నా చౌక్‌దగ్గర సోమవారం నిర్వహించిన నిరుద్యోగ దీక్షలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్. మాట్లాడుతూ "ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, నెలకు ?4,000 నిరుద్యోగ భృతి, ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త నియామకాల వేగవంతం, యువతకు ప్రాధాన్యత" వంటి హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సం" దాటినా యువతకు ఎటువంటి ఉపశమనం కలగలేదని, నియామక ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయనీ అన్నారు. నిరుద్యోగులు నిరీక్షణతో విసిగిపోతున్నారని పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కూడా మరో నిరాశగా మిగిలిందని అన్నారు.ప్రభుత్వం, అధికారంలోకి రాగానే ఆ వాగ్దానాలను మరిచిపోయిందని డివైఎఫ్ఐ నేతలు మండిపడ్డారు. యువతీ యువకులకు వాస్తవ సహాయం లభించడం లేదని, ఎన్నికల సమయంలో ప్రతి యువతి చేతికి ఒక స్కూటీ ఇస్తామని చెప్పిన హామీ కూడా మరచిపోయారని విమర్శించారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని యువత హామీలు అమలు చేయాలనీ అన్నారు. ఈ సమస్యల నెరవేర్చకపోతే, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా యువతను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభిస్తామని డివైఎఫ్ఐ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నర్సింహులు, ఈశ్వర్, సాయి, హేమలత, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు తావు లేదు

**- డీఆర్డీవో మొగులప్ప**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏవైనా అక్రమాలు చోటుచేసుకున్న ట్టయితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని డీఆర్డీవో మొగులప్ప హెచ్చరించారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన ఉపాధి హామీ 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సామాజిక తనిఖీ ఉదయం 12 గంటలకు ప్రారంభమైంది. మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన కూలీలు ఉపాధి హామీ సిబ్బంది కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వేదికపై వెల్లడించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో గ్రామసభల రూపంలో సామాజిక తనిఖీలు ఇప్పటికే జరిగినట్లు అధికారులు తెలిపారు. 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఊట్కూర్ మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఈ సామాజిక తనిఖీ జరుగుతోంది. మొత్తం రూ.4 కోట్లు 37 లక్షల 58,864 నిధులతో పనులు నిర్వహించగా, కూలీల వేతనాలుగా రూ.4 కోట్లు 16 లక్షల 74,171, మెటీరియల్ పనులకు రూ.24 లక్షల 24 వేల 693 ఖర్చు చేసినట్లు వివరాలు వెల్లడించారు. తనిఖీల్లో ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో కొన్ని అక్రమాల ఉదంతాలు వెలుగుచూస్తున్నాయని అధికారులు తెలిపారు. గ్రామాల వారీగా తనిఖీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వినయ్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఆర్పీ కుమార్, ఏపీవో లక్ష్మీ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 నవంబరు 2025

## ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థి కొమ్ము వైష్ణవికి అభినందనలు



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండలకేంద్రం కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థిని కొమ్ము వైష్ణవి ఎంబీబీఎస్ సీటు సాధించింది, 2021 -22 సంవత్సరానికి 10వ తరగతి చదివిన పాఠశాల విద్యార్థిని అనంతరం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది, తర్వాత నిర్వహించిన నీటి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వైష్ణవి సిద్దిపేట సురభి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సంపాదించింది, మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఈశ్వర్ కూతురైన వైష్ణవి కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సంపాదించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ కార్తీక్ కుమార్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసి అనంతరం డాక్టర్ గా స్థిరపడి పేద ప్రజలకు తన వంతు వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆమె తెలిపారు.

## కార్తీక మాసం సందర్భంగా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**అచ్చంపేట సూర్య న్యూస్:** కార్తీక మాసం సోమవారం సందర్భంగా అచ్చంపేట పద్మశాలి మహిళసంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. శ్రీభక్త మార్కండేయ శివాలయంలో ఉదయం శివునికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆలయంలో ఉసిరి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉసిరి చెట్టు కింద భోజనాలు చేశారు. మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, ఆడుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, దాసు జంగమ్మ, వర్కాల బాలకిష్టమ్మ, క్యామ తిరుపతమ్మ, కుకుడాల నారాయణమ్మ, మాకం పద్మ, కర్నాటి బాలమణి, వనం శ్రీదేవి, ఎల్లికంటి సావిత్రి, ఏలే విశాల లు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు సాగాలి : ఎంపీడీవో శ్రవణ్ కుమార్



**కోడేరు, సూర్య న్యూస్:** సమన్వయంతో ముందుకు సాగాలని బదిలీపై వెళ్లిన ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ గ్రామాన పనిచేసే పంచాయతీ కార్యదర్శులు అంతా సమన్వయంతో ముందుకు సాగుతూ మండల మరియు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఉన్న ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటూ నిజాయితీగా ఉద్యోగ నిర్వహణ విధులలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పై అధికారుల ఆదేశాలను జవదాటకుండా కర్తవ్య నిష్టతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కీలకం కావాలన్నారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు శోకతప్త హృదయాలతో ఎంపీడీవో శ్రవణ్ కుమార్‌ను సన్మానించారు. అదేవిధంగా నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వెంకటేశ్వర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12న చెస్ క్రీడకు ఎంపికలు

**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 అండర్స్ 17 అండర్ 19 చెస్ సెలక్షన్స్ బాయ్స్ అండ్ గర్ల్స్‌కు 12న లిటిల్ స్కాలర్‌స్కూల్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఎంపికలు నిర్వహిస్తామని జిల్లా ఎస్ జి ఎస్ సెక్రటరీ డా ఆర్ శారదా భాయి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.క్రీడాకారులు ఒరిజినల్ బోనఫైడ్ ఆధార్ కార్డు జిరాక్స్ తో అండర్ 19 క్రీడాకారులు టెన్త్ క్లాస్ ఒరిజినల్ మెమో బోనఫైడ్ ఆధార్ కార్డు జిరాక్స్‌తో 9 గంటలకు రిపోర్టు చేయాలన్నారు.చెస్ పోటీ పూర్తివివరాల కోసంరాజేశ్వర్‌రెడ్డి ఫోన్‌నెంబర్‌కి 8801355144 సంప్రదించాలన్నారు. క్రీడాకారులు తమ చెస్‌బోర్డులతో రిపోర్ట్ చేయాలన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి

- విద్యార్థులకుబాత్రూమ్ లేక తీవ్ర ఇబ్బందులు
- షార్ట్ సర్క్యూట్ కు కారణం అవుతున్న ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మరో చోటికి మార్చాలి
- సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్





**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే మరో ముగ్గురు టీచర్లను నియమించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి నాయకులతో కలిసి ఆయన నెట్టెంపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది మంది ఉండాల్సి ఉండగా కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని దీంతో పేద విద్యార్థుల విద్యకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరిపోవడం లేదని ఆర్టీఈ చట్టం ప్రకారం ఎనిమిది మంది ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా కేవలం మూడు శాంక్షన్ పోస్టు ఉన్నాయని విద్యార్థులకు చదువుకు ఆటంకం కేవలం మూడు శాంక్షన్ పోస్టు ఉన్నాయని ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేయాల్సిన పనులను నిలుపుదల చేసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని దీంతో విద్యార్థులకు బాత్రూమ్ లేక ఆరు బయటకు వెళ్ళి మూత్ర విసర్జన వెళు న్నారని మండిపడ్డారు. అలాగే విద్యార్థులకు వాష్ రూమ్ లకు తలుపులు లేవని, గదుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. వంట గది లేక ఆఫీస్ రూమ్ లోనే వంట ఏర్పాటు చేశారని ఇంత ఘోరమైన పరిస్థితి పాఠశాలలో ఏర్పడిందని అన్నారు. గదుల కొరత ఏర్పడడంతో ఒక్క గదిలో మూడు తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని వెంటనే గదుల కొరతను తీర్చాలన్నారు. తాగునీటి సౌకర్యం లేక బయటి నుంచి తాగునీరు తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నామని విద్యార్థులు తెలుపగా పాఠశాల విద్యార్థుల సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు ఇస్తున్నాయని అవేవీ అమలు చేయకుండా రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఎస్సీ కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని ద్వారా అనేకసార్లు మూగ జీవాలు మృతి చెంది దాదాపు 2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. వర్షాకాల సమయంలో చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు ఎర్త్ రావడం ద్వారా షార్ట్ సర్క్యూట్ వస్తుందని కాలనీవాసులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి ఊరు బయటకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మునెప్ప, ఆంజనేయులు, మండల నాయకులు గుడిసె శివన్న, రమేష్, లక్ష్మన్న, మహానంది, నేతన్న, గోపాల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండటం నేర్చుకోండి : డాక్టర్ ఏంజెల్





**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు పరిధిలోని పరుమాల గ్రామంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూ ఆర్ఎస్ హాస్టల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఏంజెల్ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొని విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏంజెల్ హాస్టల్ విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్య స్థితిని పరిశీలించి,ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోగనిరోధక చర్యలు గురించి వివరించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, శుభ్రతే ఆరోగ్యానికి మూలమని తెలియజేశారు.హాస్టల్ వంటశాలను సందర్శించిన డాక్టర్ ఏంజెల్ ,అక్కడి ఆహార పదార్థాల తయారీ, భోజనం అందించే విధానం,త్రాగునీటి పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం ఎల్లప్పుడూ శుభ్రంగా,పోషక విలువలతో కూడినదిగా ఉండాలని ప్రిన్సిపల్, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. హాస్టల్‌లో అత్యవసర పరిస్థితులకు ప్రాథమిక వైద్య మందులు అందుబాటులో ఉంచుకోవాలని స్టాఫ్ నర్స్ కు సూచించారు. విద్యార్థుల్లో సాధారణ వ్యాధులపై అవగాహన పెంచే విధంగా, నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈవో రవిచంద్ర, సూపర్వైజర్ విజయ్ భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పి శ్వేత, ఏఎన్ఎం రాధ, ఆశ వర్కర్,ప్రిన్సిపల్ అనిలా కుమారి, స్టాఫ్ నర్సులు గౌతమి %ు% లావణ్య,అలాగే హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఉద్యాన సబ్సిడీలపై నేడే అవగాహన

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటలకు రైతుల కోసం అవగాహన సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతులకు పలు కీలక అంశాలపై అధికారులు వివరాలు అందించనున్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, అలాగే టమాట, వంకాయ, మిర్చి, క్యాబేజ్, కాలీఫ్లవర్ తదితర కూరగాయల నాటు మొక్కలపై లభించే సబ్సిడీలపై విపులంగా తెలియజేయనున్నట్లు తెలిపారు. మామిడి, బత్తాయి, దానిమ్మ, జామ, సీతాఫలం, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోట పంటలకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీల వివరాలు కూడా సమావేశంలో వివరించనున్నారు. అదనంగా పవర్ టిల్లర్స్, బ్రష్ కట్టర్స్, నాప్సాక్ స్ప్రేయర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలపై అందుబాటులో ఉన్న సబ్సిడీల సమాచారాన్ని కూడా అధికారులు రైతులకు అందించనున్నారు. తమకు లభించే సౌకర్యాలు, సబ్సిడీల గురించి సమగ్రంగా తెలుసుకోవడానికి రైతు సోదరులంతా సమావేశానికి హాజరు కావాలని ఉద్యానశాఖ అధికారులు సూచించారు.

## యూత్ ఫర్ సర్వీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**జడ్చర్ల సూర్య న్యూస్:** గ్రామీణ స్థాయి ప్రభుత్వ పాఠశాలలో చదువు కునే పేద విద్యార్థులను ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో యూత్‌ఫర్‌సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సోమవారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష రాసే ఎనిమిదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సర్వీస్ కోఆర్డినేటర్ రాఘవేందర్ మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చిన మేము గ్రామీణ ప్రాంతంలో ఉండే పేద విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటామని వారి ఉన్నత చదువులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతప్ప, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రజా వైద్యులు పగిడాల శ్రీనివాస్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట,స్వామి వారి కళ్యాణ వేడుకల్లో ప్రజా వైద్యులు.పగిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయనకు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ నీలమ్మ, మూడవత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెకె ట్రస్ట్ పింఛన్లు పంపిణీ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో 14వ,నెల పింఛన్ పంపిణీ చేసినట్లు జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహా చారి తెలిపారు. 286మంది వయోవృద్ధులు, వికలాంగులు, మహిళలకు రూ.100చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ చారి,పుట్టి అంజయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్‌కు స్వాగతం పలికిన దేవాలయ సిబ్బంది



**మల్లకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ ఆదిశిలా క్షేత్రంలోశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు గత జూన్ నెలలో అమెరికా వెళ్లగా సోమవారం మాతృ దేశమైన ఇండియా రాగా ఆయనకు తాటికుంట మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వీరయ్య, అశోక్, శ్రీనివాసులు, ఆరిగిద్ద రాముడు,వీరారెడ్డి,దేవాలయ సిబ్బంది శీను, చక్రి, ఉరుకుందు, కృష్ణ అభిమానులు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

# లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** ఈ నెల 15వ తేదీన నిర్వహించే ప్రత్యేక స్పెషల్‌లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు, కక్షిదారులు పూర్తిగా ఈ స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ఇరు పక్షాల సమ్మతితో కేసులను త్వరగ, తక్కువ ఖర్చుతో పరిష్కరించే ప్రజలకు ఉపయోగకరమైన అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, వైవాహిక %ం% కుటుంబ సమస్యలు, డ్రంకన్ డ్రైవ్, మోటార్ వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం వంటి వివిధ కేసులలో రాజీ కుర్చుకోవచ్చు అని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోరాదు. రాజీ అనేది శాంతికి, పరిష్కారానికి సరైన మార్గం అని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని ప్రతి కక్షిదారు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు,ఎస్ ఎచ్ ఓలు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్‌లు సంబంధిత సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తమ కేసులు రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ గారు సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని ఎస్పీ తెలిపారు.

## వినుత పద్ధతిలో విద్యార్థులకు బోధించాలి : ఎంఈఓ చంద్రశేఖర్



**గోపాలపేట సూర్య :** మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్న పద్ధతిలో విద్యార్థులకు విద్యను బోధించాలని సూచించారు సోమవారంతో మండల కేంద్రంలో హెచ్ఎం లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నత పాఠశాలలో లిప్ కార్యక్రమం లు అమలు అయ్యేటట్లు చూడాలన్నారు పాఠశాల స్థాయిలో అమలయ్యే వివిధ గా కార్యక్రమాల్లో భాగంగా యు డైస్ లో పాఠశాలకు సంబంధించిన భౌతిక వనరులు అన్ని నమోదు చేయాలన్నారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు రోజువారి ఫేస్ రికగ్నిజేషన్ సిస్టంలో హాజరు నమోదు చేయాలన్నారు మండలంలోని ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేసి జిల్లాలోని గోపాలపేట మండలాన్ని ముందు వరుసలో ఉండే విధంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు సమావేశానికి ముందు కవి రచయిత అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంఈఓ ప్రభాకర్ ఎంఈఓ చంద్రశేఖర్ ను హెచ్ఎంలు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎంలు రంగస్వామి వేణా చారి గురుకుల ప్రిన్సిపాల్ ఆరోగ్యం భాస్కర్ నాయక్ ఈశ్వర చారి సీఆర్పీలు చంద్రశేఖర్ అమృత జడ్.పి.హెచ్.ఎస్ బాలికల హెచ్ఎం టి విజయ తదితరులున్నారు.

# 8నెలలు గడుస్తున్న రైతులకు జమ కానీ బోనస్

### - పూర్తిస్థాయిలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు కానీ కొనుగోలు కేంద్రాలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** గత యాసంగి సీజన్ లో అమ్మిన వరి ధాన్యానికి దాదాపు 8 నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చెప్పినటువంటి రూ.500 బోనస్ నేటికీ రైతుల ఖాతాలలో జమ చేయలేదని,నెల రోజుల నుంచి వరి,మొక్కజొన్న కోతలు జరిపి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టుకొని ఉన్నా కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయలేదని బీజేపీ కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి ఆరోపించారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గత సీజన్ లో అమ్మిన వరి ధాన్యానికి నేటికీ రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమకాలేదన్నారు.ధాన్యం కల్లాల్లో వున్నప్పటి కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం ఆ యొక్క ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయడంలేదని అన్నారు.అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం,కిసాన్ మోర్చా నాయకులు వెంకట్రామా రెడ్డి, జ్ఞానేశ్వర్, కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి,గోపాల్పేట్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఏ రహీం ఆశయ సాధనకి ఉద్యమం చేస్తాం

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్



**అచ్చంపేట సూర్యన్యూస్:** ఎంఏరహీం 35 వర్ధంతి కార్యక్రమాన్ని వారి స్వగ్రామం బొమ్మనపల్లిలో మండల కార్యదర్శి వర్గ సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశ నాయక్ మాట్లాడుతూ పేదరికం పోవాలని అందరికీ భూమి దక్కాలని అందరికీ ఇల్లు ఉండాలని సమానంగా జీవించాలని ఉద్యమం చేస్తున్న కామ్రేడ్ ఎన్ని రహీంని బూర్జువా రాజకీయ నాయకులతో చేతులు కలిపి ఓ ఇంట్లో సమావేశమైన రహీమును మాటుగాసి నక్సలైట్లు తుపాకులతో కాల్చి గొడ్డలితో నరికి చంపారని వ్యక్తిని చంపవచ్చు గాని వారి ఆశయాన్ని చంపలేరని వారు అన్నారు. నక్సలైట్లు ఈరోజుఎక్కడ ఉన్నారని అన్నారు. ఒక్కొక్క ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ రాజ్యాలు ఏలుతున్న అమెరికా లాంటి దేశంలోని న్యూయార్క్ లోనే ఎర్రజెండా సర్రెందని, ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తున్న పరిస్థితిని మీరు చూస్తున్నారని రాబోయే కాలంలో భారత దేశంలో కూడా మతాలు ఏలిన తర్వాత ఎర్రజెండా ఎలక తప్పదని నిపుణులు మేధావులు చెప్తున్నారని దాని దృష్టిలో పెట్టుకొని గ్రామ గ్రామాన పార్టీ విస్తరణ కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్,ఎస్.మల్లేష్, పార్టీ నాయకులు నారమోని వీరయ్య, గోపాల్, పర్వతాలు, మల్లయ్య, కరీం, వీరయ్య, వెంకటయ్య సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతాం
### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు



**పాలమూరు సూర్య న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధనకై పోరాడుతామని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన 2017 కు సంబంధించిన పీఆర్సీ బకాయిలు చెల్లించడంలో యాజమాన్యం తాత్సారం చేస్తుందని, రెండు సార్లు సర్క్యులర్ జారీ చేసి కూడా చెల్లించడంలేదని, గతంలో పనిచేసి రిటైరైన ఉద్యోగులకు సీలింగ్ లేకుండా గ్రాట్యుటీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అనుమతించాలని, విశ్రాంత ఉద్యోగుల భార్యాభర్తల వైద్య చికిత్సలకు చెల్లిస్తున్న 4 లక్షల రూపాయలను 6 లక్షలకు పెంచాలనే అనేక డిమాండ్ల ను ఆయన ప్రస్తావించారు. అధ్యక్షుడు రాజసింహుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాల్సిన 'ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం' ను ఎమ్మెల్యే హాజరుకానందున వాయిదా వేశామని, త్వరలో ఎమ్మెల్యే చేత ప్రారంభింప చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సయ్యద్ ఫరీద్, ప్రభాకర్, కాంగ్రెస్ నాయకుడు గోపాల్ యాదవ్, వి.రాంచంద్రయ్య, అమినోద్దీన్, కె.రవీందర్ రెడ్డి, అంజన్న, భగవంతు, బిహెచ్ కుమార్, ఆర్.నారాయణ, జిబి పాల్ పాల్గొన్నారు.

## మైనారిటీ అర్బన్ కేజీబీవీని సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ పట్టణం లో గల మైనారిటీ కేజీబీవీ ని సందర్శించారు. అక్కడ వంట గది ని పరిశీలించి అక్కడ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని సూచించారు మరియు నిత్యావసర వస్తువులు నిల్వ వుండే స్టోర్ రూమ్ పరిశీలన చేయడం జరిగింది సరుకుల నాణ్యత మరియు కూరగాయలు తాజాగా ఉన్నాయా అని చూసారు. తరువాత పదవ తరగతి చదువు చున్న విద్యార్థినిలతో వారికి చదువు లో ఉన్నత మార్కులు ఏ విధముగా సాధించాలో మెలకువలు చెప్పడం జరిగింది.

## చెరుకు రైతులకు డ్రిప్ సబ్సిడీ ఇవ్వాలి
### కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న



**అమరచింత, సూర్య న్యూస్:** చెరుకు రైతులకు డ్రిప్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అందించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో ని మార్క్స్ భవనంలో జరిగిన కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టన్ను చెరుకు వెయ్యి రూపాయలు బోనస్ రైతులకు ఇవ్వాలని ఆయన కోరారు. హైవే నుండి చెరుకు పరిశ్రమ వరకు డబల్ రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సంఘ పోరాటాల ఫలితంగానే కృష్ణవేణి చెరుకు పరిశ్రమ యజమాన్యం టన్ను చెరుకు 3927 రూపాయలు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాస రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి చంద్రసేనారెడ్డి, ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి శ్రీనివాసులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

### - మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలి
### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు

**పాలమూరు సూర్య న్యూస్:** కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని, అర్హులైన ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరుతూ సోమవారం మహబూబ్నగర్ రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు మాట్లాడుతూ మండలంలోని మాచన్నపల్లి గ్రామంలోని 151 సర్వే నెంబర్లో రెండెకరాల 30 గుంటల ప్రభుత్వ భూమిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినప్పటికీ అర్హులైన పేదలకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. మిగిలిన భూమిలో అదే గ్రామానికి చెందిన శ్రీను, హరికృష్ణ, బాలయ్య, బిచ్చన్నలు అక్రమంగా పశువుల కోసం రేకుల షెడ్డు నిర్మించి మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాళాలు వేసుకున్నా అధికారులు ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. అధికారులు వెంటనే స్పందించి మిగిలిన డబుల్ బెడ్ రూము ఇళ్లను పేదలకు ఇవ్వాలని,



మిగిలిన ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్కు వినతిపత్రం సమర్పించగా సంబంధిత అధికారులతో విచారణ చేయిస్తామని, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కడియాల మోహన్, హనుమంతు, ఖాదర్ శివలీల, వెంకటయ్య,పద్మ, సత్యమ్మ, వెంకటమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

# ఆస్పత్రి కోసం...నేడు పేటలో బిజెపి అర్ధనగ్న నిరసన ప్రదర్శన
## జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు ఆస్పత్రి ఏర్పాటు చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 11న పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నంద నామాజీ,పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 70 వేల జనాభా ఉన్నా పట్టణంలో ఉన్న ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి తరలించారని అన్నారు.ఆస్పత్రిని తరలించి 6 నెలలు గడిచిందని అప్పటి నుంచి పట్టణ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోక ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన 20 మంది సకాలంలో వైద్యం అందక మరణించారని తెలిపారు.ఆస్పత్రిని తరలించినప్పటి నుంచి బిజెపి అనేక ఉద్యమాలు చేపట్టిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు.బిజెపి ఉద్యమం చేసినప్పుడు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రెస్ మీట్ పెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 8 కోట్లతో ఏరియా ఆస్పత్రి నిర్మిస్తామని అంతేకాకుండా ఎమ్మెల్యే చొరవతో మరో కోటి పెంచి నిర్మిస్తామని ప్రకటించారని ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు




పడలేదని అన్నారు.ఇప్పటికే 20 మంది చనిపోయారని అక్కడ చ చ్చిన వాటిని మాత్రం పోస్టు మార్టం కోసం పాత ఆస్పత్రికి తీసుకు వస్తున్నారని అన్నారు.ఇంకెంత మంది చనిపోతే ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఇది వరకు పాత బస్టాండ్ లో ఉన్న చిన్న పిల్లల ఆస్పత్రిలో వెంటనే ఏరియా ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రజల వెంబడి బిజెపి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.మంగళవారం ఆస్పత్రి ఏర్పాటు కోసం బిజెపి నిర్వంచే అర్ధనగ్న నిరసన ప్రదర్శన లో బిజెపి కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాలల్లో అక్షయపాత్ర వద్దు, వంటశాలల్లే ముద్దు
### ఏఐటియూసి నారాయణపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్

**ధన్వాడ సూర్యన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్రను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ అన్నారు. సోమవారం నాడు ధన్వాడ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నుండి ఎన్నో ఆలోచనలతో గతంలో ఇచ్చిన హామీలను మేరకు కార్మికుల వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని తొలగించాలన్నారు. ఈనెల 11న నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున



ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈనెల 24న రాష్ట్ర కమిషనర్ ఆఫీసర్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయా మండల కేంద్రాల్లో ఉన్న విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రేఖమ్మ సునీతమ్మ ఎల్లమ్మ , అనురాధ అంజమ్మ, సాహిదా బేగం, సుర్జాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన ఫలితాలను భవిష్యత్తు తరాలకు అందించాలి - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్

**మహబూబ్నగర్ పియూ సూర్య న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో వాణిజ్యశాస్త్ర విభాగంలో అధ్యాపకునిగా పనిచేసిన డాక్టర్ వెంకటేష్ మద్దెని సమర్పించిన పీహెచ్డీ తీసిస్ ను ఇంటర్నేషనల్ పబ్లికేషన్ లాంబర్ట్ అకాడమీ పబ్లికేటింగ్ వారు ఫార్మర్స్ పర్సెప్షన్ టు వర్డ్స్ క్రాప్ ఇన్సూరెన్స్ బుక్కును ప్రచురించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సోమవారం ఉపకులపతి ఆచార్య జి ఎన్ ఆచార్య శ్రీనివాస్ రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముకని, రైతాంగం పైన పరిశోధనలు చేయడం గొప్ప విశేషమని, వ్యవసాయంలో జరిగే ప్రమాదాలను తగ్గించడానికి బీమా తప్పనిసరి అయినప్పటికీ దానిని క్లెయిమ్ చేసుకునే అవగాహన రైతులకు తక్కువగా ఉంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయం ను లాభదాయకంగా మార్చాలని, పరిశోధనా ఫలితాలను పుస్తక రూపంలో ముద్రించి భవిష్యత్తు తరాలకు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో వివాగాధిపతి డా అనురాధ ,పరీక్షల నియంత్రణ



అధికారి జి డా ప్రవీణ ,డాక్టర్ కె రాజ్ కుమార్ ,అధ్యాపకులు డాక్టర్ భూమయ్య ,రంగప్ప, సురేష్, డా కరుణాకర్ రెడ్డి,డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ సుదర్శన్ రెడ్డి ,డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ సోమేశ్వర్, డా సిద్దరామ గౌడ్, డా శిలాస్, డా సోమేశ్వర్, డా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాయమైపోయిన మనిషన్నవాడు"



**కోడేరు, సూర్యన్యూస్:** "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అనే పాటతో ప్రజా జీవితంలోనికి ప్రవేశించిన అందెశ్రీ (64సం:లు) మరణం తీరని లోటు అని కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అన్నారు. అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య, ఆయన కలం పేరు అందెశ్రీ. ఈయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో జన్మించారు. పెద్దగా విద్యావంతుడు కాకపోయినా స్వయంగా నేర్చుకొని జీవితాన్నే గురువుగా స్వీకరించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. గొర్రెల కాపరి నుండి డాక్టరేట్ వరకు ఆయన ప్రయాణం సాగించిన ఆయన ఓ సంచలనగీతం "మాయమైపోతు న్నడమ్మా మనిషన్నవాడు" పాటను రచించి, మొదటిసారి ఆయన పాడిన పాట కూడా ఇదే. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన "జయ జయ హే తెలంగాణ జననీ జయ కేతనం" ఆయన కలం నుండి జాలువారి నేడు తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం అయింది. సినిమాలలో పాటలు వ్రాసి నంది అవార్డు, దాశరథి పురస్కారం, మరెన్నో పురస్కారాలు పొందిన అందెశ్రీ ప్రయాణం నేటి యువ కవులకు మార్గదర్శకం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలో పూసల బాలయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆటో లక్ష్మణ్ తండ్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ జిన్నారెడ్డి పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో టిపి సిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య నాయకులు బాలకృష్ణ నాయుడు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు లు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు వేయాలంటూ కలెక్టర్ కు వినతిపత్రం



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రం రాజోలి పొలిమేర నుండీ శాంతినగర్ వరకు రోడ్డు వేయాలంటూ జిల్లా కలెక్టర్ కు కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు రాజోలు పొలిమేర నుంచి శాంతినగర్ వరకు రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణించడానికి ప్రజలు నరకయాతన పడుతున్నారని కాబట్టి బీటు రోడ్డుతక్షణమే వేయాలనికలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేసి కలెక్టర్ గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి



**ధరూర్ సూర్య న్యూస్:** ధరూర్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు టి-సాట్ అండ్ టీజీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో జరిగిన అన్యువల్ స్టూడెంట్స్ కాంపిటీషన్-2025 పోటీలలో క్విజ్ కంపిటిషన్ లో జిల్లా ఫస్ట్ కిషోర్ టెన్త్ క్లాస్,ఎస్సయ్ రైటింగ్ కాంపిటీషన్ లో జిల్లా ఫస్ట్ పి.శివ కుమార్ టెన్త్ క్లాస్ విద్యార్థికి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ విద్యార్థులు జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు.

## కంప్యూటర్ పరిజ్ఞానంతో మెరుగైన ఉద్యోగావకాశాలు

### -పియు ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మరియు పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేశారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,కంప్యూటర్లో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థిని ,విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలలో రాణిస్తూ లక్షలలో ప్యాకేజీ పొంది వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తూ సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాలవి, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. భూమయ్య, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల హెచ్ఓడి, పండుగ రామరాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ రవికుమార్ పాల్గొన్నారు.

## 18న మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు



**పాలమూరు సూర్య న్యూస్:** నవంబర్ 18న సంగారెడ్డిలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు నిర్వహించనున్నామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్లను సిఐటియు యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుల కే. బలరాం విభూలక్ష్మి తదితర నేతలు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని మెడికల్ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,శేఖర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి ,నేహా ,హేమలత, సుభాష్ చంద్ర, విజయకుమార్, రాములు ,ఖలీల్ సిఐటియూ నాయకులు రాజకుమార్ పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు



**ఊర్కొండ, సూర్యన్యూస్:** బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉరుకొండ, కల్వకుర్తి బిసి జేఏసి నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఉరుకొండ తాహసిల్దార్ యూసుఫ్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను జనాభా ప్రాతిపదికన గుర్తించి న్యాయం చేయాలని, బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట ప్రకారంగా న్యాయం చేయాలనీ లేనియెడల రాబోవు రోజుల్లో స్థానిక ఎలక్షన్లు సైతం బిసినాయకుల ఆధ్వర్యంలో బహిష్కరిస్తామని ప్రభుత్వలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేర్కు మణికంఠ, బీసీ నాయకులు మ్యాకల శ్రీనివాసులు, రాజేందర్, గోపాల్, జంగయ్య, ఖలీం పాషా, దార గణేష్, నాగరాజు, మ్యాకల శివ ఊర్కొండ, కల్వకుర్తి బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి ? 1,01,116/- విరాళం అందజేసిన బండారు రాజశేఖర్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణ నివాసులు బండారు త్రివేణి-రాజశేఖర్ దంపతులు వారి కుమారులు సృజన్, రోహన్ , వరుణ్ లు 1,01,116/- ( ఒక లక్ష ఒక్కవెయ్యి నూట పదహారు రూపాయలు ) విరాళాన్ని ప్రకటించి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు, పొగాకు అనీల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, వేముల సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్ ,భీమ కిషోర్, సంతోష్, రాములు యాదవ్, నిఖిల్ సాయి, వేణు సాగర్, సతీష్ కుమార్ లకు అందజేశారు.ఈ సందర్భగా ఆలయ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

## మృతి చెందిన రాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన సూర్యచంద్ర పౌండేషన్ అధినేత జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి.




**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం మాధవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాజు మృతి చెందడం జరిగింది.మృతి చెందిన ఆ కుటుంబానికి సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.నా నుండి మీ కుటుంబానికి ఎల్లప్పుడు సాయ సహకారాలు అందే విధముగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న. కాంగ్రెస్ పార్టీ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్.కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య.పోలేమోని రామకృష్ణ .రామకృష్ణారెడ్డి.పెంట మీద రఘు.టైసన్ రాఘవేంద్ర.బోయ రఘు.ఏ చంద్రశేఖర్.పెంట మీద కురుమయ్య.మంగలి రఘు.బోయ వెంకటేష్.రఘుపతి రెడ్డి.భూపాల్ రెడ్డి.పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు సూర్య న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన లోకుర్తి మరియమ్మకు బొయిని రాజుకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం అందజేశారు వైద్య చికిత్స నిమిత్తం మంజూరు కాగా మరియమ్మ కు 56000 బోయినీ రాజుకు 60000 మంజూరు కాగా స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధితులకు బాధిత కుటుంబా సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ నగేష్ గౌడ్ బాలరాజ్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబలను పరామర్శించిన ప్రజా వైద్యులు



**కోడేరు, సూర్య న్యూస్ :** మండలం లోని నర్సాయిపల్లి గ్రామంలో దేశమోని చిన్న కిష్టయ్య సమాది దగ్గర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాస్ పూలమాలతో నివాళులర్పించారు. అదేవిధంగా అనుకలి రాములు పరమపదించారు. వారి స్మశాన వాటిక అందు అంతిమయాత్రలో పాల్గొని వారి పార్థివదేహానికి పూలమలతో నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యన్ని కల్పించారు. వారితో పాటుగా భయ్య వెంకటస్వామి, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, నాగరాజు, ఆంజనేయులు, చింతకుంట వెంకటస్వామి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కవి అందెశ్రీకి నివాళులర్పించిన జిల్లా నాయకులు



**పాలమూరు సూర్య న్యూస్:** ఆకస్మికంగా మరణించిన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీకి మాజీ తెలంగాణ జేఏసీ, ఎమ్మార్ జేఏసీ, పాలమూరు అధ్యయన వేదిక చైర్మన్లు కన్వీనర్లు రాజేందర్ రెడ్డి, హనీఫ్ అహ్మద్, రాఘవాచారి, కో కన్వీనర్ కే సి వెంకటేశ్వర్లు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆరాటపడి, పోరాటంలో భాగమై పతాకగీతమైన మహనీయుడు అందెశ్రీ ఒక్కసారిగా కుప్పకూలడం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని తెలిపారు. కవితాత్మకంగా చెప్పాలంటే అందెశ్రీకి మరణం లేదని ఆయన నిరంతరం మానవ జీవనతాత్వికతను ఒడిసి పట్టుకునే ఆలోచనలలో జీవించాడని, సాహిత్య రంగంలో ఆయన ఉన్నత శిఖరాలు అధిరోహించే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు.

## అందెశ్రీ జీవితం తెలంగాణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం



**గండీడ్ మేజర్‌న్యూస్:** ఉద్యమానికిఊపు తెచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కవి అందెశ్రీ మృతి తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటు అని మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బోరు కృష్ణయ్య అన్నారు. సోమవారం మరణించిన అందెశ్రీ చిత్రపటానికి నివాళు లర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బుక్కెడు బువ్వ కోసం పశువుల కాపరిగా కూలీగా పనిచేశారు దీనితో ఆయన విద్యకు దూరమయ్యారు. కానీ ప్రకృతిని గురువుగా తీసుకొని చిన్నప్పటి నుంచి ఆయన హృదయం ప్రజల కష్టాల పైన స్పందించేది. సాధారణ జీవన నేపథ్యం కలిగిన అందెశ్రీ కవిత్వం తెలంగాణ ఆత్మను ప్రతిబింబించింది. తెలంగాణ ఉద్యమంలో ఇతని పాటలు ఉద్యమానికి ఊపిరిగా మారాయి.జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతంగా మారి కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. కాకతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను పొందారు. 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దాశరథి సాహితి పురస్కారంతో గౌరవించింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు : బిజ్వార్ మహేష్ గౌడ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు అని తెలుగు ఉపన్యాసకులు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందెశ్రీ మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, ఉద్యమ గీతాలు తదితర అనేక పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత కవిగా పేరుపొందారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన సాహిత్యంతో, కంఠంతో కోట్లాది ప్రజల గొంతుకగా నిలిచారని కొనియాడారు. ఆయన రచించిన జయ జయ హే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించడం ఆయన కృషికి నిదర్శనమన్నారు. ఉద్యమ దశలో పల్లెల్లో జనజాతరలా మారిన ఆయన పాటలు స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. పల్లె నీకు వందనాలమ్మో అంటూ దద్దరిల్లిన ఆయన స్వరం ఇక వినిపించకపోవడం తెలంగాణ ప్రజలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. అయితే అందెశ్రీ భౌతికంగా లేని వినికిడి ఉన్నా, ఆయన రచనలు, కవిత్వం ప్రజలలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందెశ్రీ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు



**ధన్వాడ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. ధన్వాడ మండలంలోని కొండాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత, చెన్నయ్య లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై-ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్. ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనాప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు: నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యు మహేష్ 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఘనంగా జన్మదిన వేడుకలు

### -5 ఏండ్ల నుండి వివిధ సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహణ





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.యువ నాయకుడు మహేష్ జన్మదినం వచ్చిందంటే చాలు మహేష్ యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు ఉంటాయని అనుకోవాలి. ఆపదలో ఉన్నవారికి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తారు. దాదాపు ప్రతి సంవత్సరం మిత్రులు,అభిమానులు కలిసి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తారు. ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు,భోజనం పంపిణీ చేస్తారు.మహేష్ జన్మదినం వస్తుందంటే చాలు జిల్లాలో ని పలు గ్రామాలలో కాకుండా పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా,ఫుట్బాక్, గు రిమిట్కాలు తదితర గ్రామాల నుంచి వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అభిమానులు, మిత్రుల మధ్య సేవ కార్యక్రమంలో యువ మహేష్ పాల్గొని నిర్వహిస్తారు. అలాగే ఈ సంవత్సరం కూడా మహేష్ జన్మదినం సందర్భంగా 4 అంగన్వాడీ స్కూల్ లో చిన్న పిల్లలకుపలకలు,బుక్స్,చాక్లెట్,ప్లేట్స్, గ్లాస్ లు పంపిణీ చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్, అన్నదానం అందించారు.యువకులు ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.అలాగే నారాయణపేట లోని వివిధ గ్రామాలలో మహేష్ జన్మదినని పురస్కరించుకొని గ్రామాలలో స్టేజ్ వేసి చిన్నపిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల నుండి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు .కర్ణాటక నుండి కూడా మహేష్ ఆత్మీయులు ఫ్రెండ్స్,అభిమానులు పెద్ద ఎత్తున నారాయపేటకు వచ్చి పెద్ద పులమలతో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రం లోని వివిధ వార్డుల యువకులు,చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాలు వచ్చి యు.మహేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల సంతాపం - టీఎస్‌యుటిఎఫ్

**పాలమూరు సూర్య న్యూస్:** ప్రముఖ కవి రచయిత అందుశ్రీ ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా కమిటీ తరఫున తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె. రవికుమార్,ఎన్.వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటతో పాటు, ఎన్నో ప్రజా ఉద్యమ గీతాలు రాసిన ప్రజా కవి అందెశ్రీ సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ "రాసిన అందె శ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కొట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలటం విచారకరమని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను రాసిన అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ సాహితీలోకానికి తీరనిలోటని ప్రముఖ కవి, విద్యావేత్త,కే.లక్ష్మణ్ గౌడ్, పాలమూరు సాహితి అధ్యక్షులు డా.భీంపల్లి శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయజయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నినదించిందని గుర్తుచేశారు. అందెశ్రీ రాసిన అనేక గేయాలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. అందెశ్రీ మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణ వాగ్గేయకారుడు అందెశ్రీకి అశ్రునివాళి - టిపిటిఎఫ్

**పాలమూరు సూర్య న్యూస్:** ఆశుకవిత్వానికి అందె వేసిన చేయి,తెలంగాణానికి ఆయనే సిరి! అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ పాట రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ప్రకటించింది. అందెశ్రీ కి అశ్రునివాళి, జోహార్లు తెలుపుతూ తమ కమిటీ తరఫున సంతాపం తెలుపుతున్నట్టు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణమ్మ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమూద్, నవీన్, ప్రవీణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాయమైపోతున్న మనిషితనాన్ని,తన కవితా ప్రకృతి ఒడిలో కూచోబెట్టి, తన పదాలతో ప్రజా చైతన్యాన్ని ధూం..ధాం...అంటూ తట్టిలేపి తెలంగాణ పాటకు విశ్వవ్యాప్త కీర్తిని తెలుగు పదానికి మరో రూపునూ ఇచ్చిన వాగ్గేయకారుడి మరణం ప్రజా ఉద్యమాలకు, సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు.బలపం పట్టకుండా, అక్షరాలు దిద్దకుండా, గుక్కతిప్పుకోకుండా గుండెల్ని నింపేలా పదాల పదనిసలను అందంగా ఆశువుగా ఆలపించిన అందెల రవళి అని పేర్కొన్నారు.వారి కుటుంబానికి టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని తెలిపారు.

## 'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీఓ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,ప్రజలు అందజేసే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని. సోమవారం రెండు ఫిర్యాదుల అందినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

### - ప్రజావాణిలో 61 ఫిర్యాదులు స్వీకరణ



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 27 ఫిర్యాదులు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల జిల్లా నూతనంగా డిఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సంధ్య కిరణ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## శాంతి భద్రత పరిరక్షణలో ముందుండాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**అమరచింత, సూర్య న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముందుండి పనిచేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం అమరచింత పోలీస్ స్టేషన్ నూతన భవనం కోసం సర్వేనెంబర్ 587 లో గల స్థలాన్ని పరిశీలన చేసి అనంతరం అమరచింత పోలీస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పూర్తి స్థాయిలో అదుపులో ఉన్నాయని అన్నారు.పోలీసులు ప్రజలతో మమేకమై ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు.అమరచింత పోలీస్ స్టేషన్ కోసం గతంలో కేటాయించిన స్థలంలో ఒక ఎకరా మాత్రమే కేటాయించారని అక్కడ రెండు ఎకరాల స్థలం కేటాయిస్తే భవిష్యత్తులో పోలీస్ స్టేషన్ తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, డిఎస్పీ కార్యాలయానికి భవనాలు కట్టుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. జిల్లాలలో సీసీ కెమెరా ల ఏర్పాటు కోసం ఆయా మండలాల ఎస్సైలు స్థానిక నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలతో కలిసి ముందుకు వెళ్తున్నారని అన్నారు. సీసీ కెమెరాలతో నేర చరిత్ర దొంగతనాలు అదుపులో ఉంటాయని ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో ఎస్సైలు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు 100% పూర్తిచేసే విధంగా కృషి చేయాలి ఆయన ఆదేశించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ భవనం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయవని అన్నారు. ఐజి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు అమరచింత పోలీస్ స్టేషన్ నూతన భవనం కోసం స్థల పరిశీలన చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు సిఐ శివకుమార్, ఎస్ఐ స్వాతి పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు డి. ఎస్పీ, సర్కిల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 10 అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులతో పాటు పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజా పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకూడదని, ఆయా కేసులలో చేసిన పురోగతి ని బాధితులకు తెలియజేయాలనీ అన్నారు. వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి -03, గొడవలకు సంబంధించి -02, అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని-01, ఇతర అంశాలకు సంబంధించి 04 పిర్యాదులు రావడం జరిగింది.

## ఫిర్యాదులు, అర్జీలు వేగంగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించిన పెద్ద జట్రం యువకుడు వీరేష్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామానికి చెందిన యువకుడు కుర్వ వీరేష్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించగా, 92 కేజీల విభాగంలో వీరేష్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. తెలంగాణ పోలీసు శాఖలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వీరేష్, ఈ విజయంతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. వచ్చే నెల 11 నుండి 15వ తేదీ వరకు గుజరాత్‌లో జరిగే జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆయన పాల్గొననున్నాడు. వీరేష్ బంగారు పతకం సాధించడంతో పెద్ద జట్రం గ్రామంలో హర్షం వ్యక్తమైంది. గ్రామ పెద్దలు, యువకులు వీరేష్‌ను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామ యువకుడు రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని మాజీ ఎంపీటీసీ కిరణ్ కుమార్, బీజేపీ నాయకుడు వాకిటి వెంకటేష్ అభినందించారు.

## ప్రతిఒక్కరికి రేటినో స్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### - దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినో స్కోపి అత్యాధునిక సాంకేతిక పరికరం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో ముందుగానే రెటినోపతి వ్యాధిని గుర్తించి నివారణ చర్యలకు వంద రోజులు ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లతో రెటినోపతి వైద్య పరీక్షల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్య పరీక్షలు నవంబర్ 14 నుండి ప్రారంభించి వంద రోజుల్లో జిల్లాలోని ప్రతి మధుమేహం వ్యక్తికి రెటినోపతి వైద్య పరీక్ష నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రెటినోపతి వ్యాధి మధుమేహం వ్యాధిగ్రస్తులకు సోకి క్రమంగా అందత్వం వచ్చే ప్రమాదం ఉంటుందని అందువల్ల ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన వైద్యం చేయించేచడమే వైద్య పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ఉపయోగించే రెటినోస్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని సమకూర్చుకోవడం జరిగిందని,అవసరమైన మేరకు ఆప్తాల మాలజీలను నియమించుకుని తగిన శిక్షణ ఇచ్చిన గ్రామస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తం చేయాలని సూచించారు.గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని,వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందులో పాజిటివ్ వచ్చినవారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, ఉప వైద్య ఆరోగ్య అధికారి డా.శ్రీనివాసులు, ఆప్తాలమాలజీ హెచ్.ఓ.డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము ఒకరిది... సోకు ఒకరిది!

- ఉచిత బియ్యం కేంద్ర పథకం
- కాంగ్రెస్ తప్పుడు ప్రచారంపై బీజేపీ నేత భాస్కర్ ఆగ్రహం



**ఊట్కూర్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్ మాట్లాడుతూ, కరోనా కాలం ప్రారంభమైనప్పటి నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికీ ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందజేస్తున్నారని వెల్లడించారు. అయితే కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని విస్మరించి మేమే ఉచిత బియ్యం ఇస్తున్నాం అంటూ తప్పుడు ప్రచారం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. మోడీ ఫోటో ఉన్న బియ్యం బ్యాగులను రోడ్లపై విచ్చలవిడిగా పంచుతూ ఫోటోలు దిగడం బాధాకరమని అన్నారు. ప్రతి రేషన్ దుకాణం వద్ద ప్రధాన మంత్రి మోడీ ఫోటో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కొండన్ గోపాల్, సీనియర్ నేతలు లక్ష్మణ్, ఆశప్పతో పాటు పలువురు బీజేపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న ఇసుక రవాణా

- మామూల మత్తులో పోలీసు రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా తుంగభద్ర నది నుంచి ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. తుంగభద్ర నది నుంచి టిప్పర్లతో పగలు రాత్రి తేడా లేకుండా గుట్టు చప్పుడుగా రవాణా సాగుతుంది. పోలీసు మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు తెలిసి కూడా పట్టించుకోకపోవడంతో అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం వలన ఇసుక దందా జరుగుతున్న ఏమి ఎరుగనట్లు గా వ్యవహారిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. టిప్పర్ కు 15వేల నుంచి 20,000 దాకా డిమాండ్ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇండ్ల నిర్మాణాల కోసం ఇసుక అవసరం ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రైవేటు బిల్డింగ్ల నిర్మాణాల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమంగా ఇసుకను రవాణా చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకొని బిల్డర్స్ గా మారుతున్నారు.44వ జాతీయ రహదారి వెంబడి ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. రోడ్డుకి ఇరువైపులా డాబాలు పాలసులు. హోటల్లు నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాత్రి వేళలో వాహనదారులు వాహనాలను ఆపుకొని సేద తీసుకుంటూ వెళుతున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో అక్రమ ఇసుక రవాణా మట్టి తరలింపు వంటివి జోరుగా సాగుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమల దందా మూడు పూలు ఆరు కాయలుగా పరమలిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా సాగుతున్న ఇసుక మట్టి దందాను నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా పర్మిషన్లతో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## నేడు ఎమ్మెల్యే చేత కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**గోపాలపేట సూర్య :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గోపాలపేట రేవల్లి మండలాల్లో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు ఉదయం 8 గంటలకు పొలికేపాడు 8:20కి బుద్ధారం 8:30 కి గోపాల్పేట 8:40కి చాకలి పల్లి 9 గంటలకు చెన్నూరు 9:30 కి మున్నూరు 10 గంటలకు ఏదుట్ల 10: 30 కేశంపేట 10 45 చెన్నారం 11 గంటలకు గొల్లపల్లి 11:30 నిమిషాలకు చీరకపల్లి 12 గంటలకు ఏదుల 12:30 నిమిషాలకు నాగపూర్ 12 45 నిమిషాలకు గౌదేపల్లి 1: 15 నిమిషాలకు శానాయిపల్లి 2 గంటలకు రేవల్లి 2: 30 నిమిషాలకు తలుపునూరు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- ప్రజావాణికి 95 దరఖాస్తులు



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై అందచేసిన దరఖాస్తులు సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 95 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలను,కె.జి. వి లను,గురుకుల పాఠశాలలను సంబంధిత జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి విద్యాఐఅప్‌లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు స్పెషల్ ఆఫీసర్‌లు సందర్శించి కొనుగోళ్లలో సమస్యలకు తావు లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో లబ్ధిదారులు సమస్యలు,పేమెంట్ ఇతరత్రా ఉంటే గృహ నిర్మాణ శాఖ పి.డి.దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో,సి.ఎం.ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.కోర్టు కేసులకు సంబంధించి శాఖలు కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. తొలుత సమావేశంలో ప్రముఖ కవి అందెశ్రీ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకట రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థిపై ఉపాధ్యాయుడి దాడి : తల్లిదండ్రుల ఆగ్రహం

**జడ్చర్ల, సూర్యన్యూస్:** జడ్చర్ల పట్టణంలో మరోసారి విద్యాసంస్థల్లో విద్యార్థులపై హింసా ఘటన కలకలం రేపింది. జడ్చర్ల మండల పరిధిలోని కిష్టం పల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి బొడ్డుపల్లి సిద్ధార్థ చారిపై గణితశాస్త్ర ఉపాధ్యాయుడు అమానుషంగా వ్యవహరించిన ఘటనతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం ప్రకారం, చిన్నపాటి తప్పిదానికి గాను ఉపాధ్యాయుడు విద్యార్థి చెంపపై బలంగా కొట్టడంతో ఎడమ చెవి నుండి రక్తస్రావం ప్రారంభమైంది. గాయపడిన విద్యార్థిని ఇతరులు చూసి ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆగ్రహంతో పాఠశాల వద్దకు చేరుకుని ఉపాధ్యాయుడిని చూపించాలని డిమాండ్ చేశారు. వారి ఆవేశం తీవ్రరూపం దాల్చడంతో పాఠశాల కార్యాలయ తలుపులు బద్దలయ్యాయి. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై ఘాటుగా విరుచుకుపడ్డారు. ఘటన జరిగిన తరువాత కూడా పాఠశాల అధికారులు తమకు సమాచారం ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో గతంలో నిశాంత్ అనే మరో విద్యార్థిని కూడా కొట్టడంతో చెవిలో రక్తస్రావం జరిగినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో ఇలాంటి ఘటనలు పదేపదే జరుగుతుండడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. విద్యాశాఖ అధికారులు కూడా విచారణ ప్రారంభించారు. విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనతో జడ్చర్ల పట్టణంలో విద్యాసంస్థల భద్రత, ఉపాధ్యాయుల ప్రవర్తనపై చర్చ చెలరేగింది. తల్లిదండ్రులు విద్యార్థులపై హింసకు పాల్పడే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలో నెలకొన్న ఉద్రిక్తత వాతావరణానికి చేరుకున్న ఎస్సై మల్లేష్ ఉపాధ్యాయుని స్టేషన్కు తరలించే క్రమంలో విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు సదరు ఉపాధ్యాయుడికి దేహ శుద్ధి చేశారు. విద్యార్థి తండ్రి బొడ్డుపల్లి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడు నాగరాజు పై కేసు నమోదు చేశామని జడ్చర్ల సిఐ కమలాకర్ తెలిపారు.



పాఠశాలలో బయట నుంచి యాజమాన్యంతో ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు



## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ సూర్యన్యూస్:** సోమవారం అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757